

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## విద్యాలక్ష్మీ దేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు



**పెంచలకోన(రావూరు), అక్టోబరు21ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల క్ష్మీనరసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ ఆధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న దశరా శరన్నవరాత్రోత్సవాలలో బాగంగా ఎడవ రోజైన శనివారం అమ్మవారు శ్రీ విధ్యాలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పాలు,పెరుగు తేనే నెయ్యి,పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో స్నపన తరుమంజనం(అభిషేకం) నిర్వహించారు.

**అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ** పూలాంగి సేవ నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమ పూజా,ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.భక్తులకు కావలసిన వసతి,బోజన సౌకర్యాలను ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి నారాయణలు పర్యవేక్షించగా స్వామి వారి పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో ఆలయ ప్రధానార్చకులు గూండ్లూరు సీతారామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు నిర్వహించారు



**శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మీ దేవి**

మద్దెలమడుగు వాగు వద్ద వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో వెలసి వున్న శ్రీ మహాలక్ష్మీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో ఎడవ రోజైన శనివారం శ్రీ సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా ఉదయం ఆలయంలో అమ్మవారి మూలమూర్తికి అభిషేకం, నూతన వస్త్రాల సమర్పణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, లలితాసహస్రనామ పారయణ,పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు.

## శ్రీ గాయత్రిదేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శనివారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కె. భువనేశ్వర్‌రావు-పద్మజదంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, రుత్వికులు శేఖర్‌స్వామి, సతీష్‌స్వామి, భక్తులు ఉన్నారు.



## భండాసురవధ అలంకారంలో కామాక్షితాయి

**బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం కామాక్షితాయి భండాసుర వధ అలంకారలంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గోని కామాక్షితాయిని దర్శించుకొని పరవశించారు. ఈకార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా,పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో కలుగోళ శాంభవి



**కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త** కావలి గ్రామదేవత శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి శేషవాహన సేవ ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు అమ్మవారికి విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయం వద్ద జరిగిన నృత్య ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ ధర్మకర్త కసవరాజు కృష్ణమోహన్, ఆచారపు కర్తలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## శివాలయంలో దుర్గాదేవి అలంకారాన్ని దర్శించుకున్న భక్తజనం



**కావలి,అక్టోబరు 21 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని శ్రీ దుర్గా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో (కావలి శివాలయం) దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం దుర్గాదేవి అలంకారాన్ని భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో దుర్గాష్టమి-కూష్మాండబలి, అభిషేకోత్సవాలు, కలశార్చన, బాలజపం, దేవీ నవావర్ణార్చన, ఖడ్గమాల పూజ, కూష్మాండ హోమం, తదితర కార్యక్రమాలు జరిగాయి. ఆలయ వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## 700కెజీల వెండి పట్టీలతో కన్యకాపరమేశ్వరి ఆలయాలంకరణ



**నెల్లూరు,అక్టోబరు21 ప్రభాతవార్త-విద్య** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసి ఉన న్శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని 700 కేజీల వెండి పట్టీలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కాగా శనివారంరోజు శ్రీ మాతా కన్యకాపరమేశ్వరి అమ్మవారు ధనలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా అనుమానశెట్టి హరగోపాల్, శైలజకుమారి లు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ధ్వారకానాద్ మాట్లాడుతు 700 కేజీల వెండితో అమ్మవారిని ప్రత్యేకంగా రప్పించిన కళాకారులు అలంకరించటం జరిగిందన్నారు. ఈ ఏర్పాట్ల కోసం తనకు సహకరించిన అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అర్చక స్వాములు భక్తులకుతీర్ధ ప్రసాదాలు వితరణ చేశారు.





నెల్లూరు ఇరుకళల పరమేశ్వరి, శ్రీ రాజరాజేశ్వరి ఆలయాల్లో..

## మృతదేహం లభ్యం



**కోవూరు,అక్టోబర్21 ప్రభాతవార్త :** కోవూరులోని పెన్నానదిలో సరదాగా ఈతకు వచ్చి శుక్రవారం గల్లంతైన నెల్లూరు బాలాజీనగర్‌కు చెందిన పి. హరికృష్ణ మృతదేహం శనివారం పెన్నానదిలో లభ్యమైంది. ఈ మేరకు మృతదేహానికి శవపంచనామా చేసి పోస్టుమార్టంకు తరలించినట్లు కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్ తెలిపారు. సరదాగా ఈతకు వచ్చి కుమారుడిని పోగొట్టుకున్న ఆ కుటుంబ సభ్యుల రోధన వర్ణణాతీతంగా మారింది.

# అమరవీరులకు ఘనంగా నివాళులు





**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల స్మృతి దినం-2023 సందర్భంగా స్మృతి పరేడ్‌ను నెల్లూరు నగరంలోని పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద గల పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించి, అమరవీరులకు ఘననివాళులర్పించారు. కర్తవ్య నిర్వహణలో ప్రమాదాలకు తలవంచలేదు. ప్రాణాలను కూడా లెక్కచేయలేదు. నింగి సైతం నీకు వంగిసలాం చేస్తుంది. తనలో నిన్ను దాచుకున్నందుకు నేలతల్లి గర్విస్తోంది. విధి నిర్వహణలో మీ బలిదానాలు వెలకట్టలేనివి. మీ ప్రాణాలు విడిచి శాంతి భద్రతల కోసం సమిదులై ప్రజల గుండెల్లో ప్రమిదలయ్యారు.. మీ త్యాగాలు వెలకట్టలేనివి. ఓ వీర జవాన్‌లారా మీకు మా నీరాజనాలు.. అంటూ జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తప్త హృదయంతో పలికిన మాటలు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా, ప్రజల శ్రేయస్సు కొరకుమీ ప్రాణాలను పణంగా పెట్టిన యోధులకు, వెలకట్టలేని మీ త్యాగానికి ఇదే మా హృదయాంజలి అని అంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్సీ, మేయర్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ తమ యొక్క విధులలో పరిపూర్ణతను సాధిస్తూ, తమను తాము దేశంలోనే అత్యుత్తమ



శాఖగా గుర్తింపు పొందుతూ, ఎప్పటికప్పుడు నేర నియంత్రణలో నేర పరిశోధన, నేర గుర్తింపులో నూతన రీతులు అవలంభిస్తూ, ప్రజా సేవలో ముందడుగు వేస్తూ నూతన పద్ధతిలో తమ వృత్తి నైపుణ్యాన్ని మొగుపరుచుకొంటూ ప్రశంసలకు పొంగిపోకుండా, విమర్శలకు వెరవకుండా, ఎటువంటి సవాళ్ళుకైనా సిద్దంగా ఉంటూ దేశంలోని అత్యుత్తమ పోలీసు దళముగా ఉన్న పేరును నిలుపుకున్నందుకు మీ అందరికి నా అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఏ ఆపదకైనా మొదట గుర్తుకు వచ్చేది ఆశ్రయించేది పోలీసులనే అని తెలిపారు. సమాజంలో గుర్తించుకోవాల్సిన, తప్పక గౌరవించాల్సిన, గౌరవం పొందగలిగిన వ్యక్తి పోలీసే. ప్రజా రక్షణకు పోలీసుల సేవలు ఆజరామరం.. స్ఫూర్తిదాయకం, అమరులైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. జిల్లా కలెక్టర్ హరినారాయణన్, అంతర్గతంగా దేశంలోపల ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడటానికి పోలీసులు రేయింబవళ్ళు విధి నిర్వహణలో ఉంటారు. సమాజానికి పోలీసు వ్యవస్థ వెన్నుముక, దేశం లోపల ఉన్న ఇంటర్నల్ టెర్రరిజం, నక్సలిజం, సంఘవిద్రోహ శక్తులను అణచివేయుటలో పోలీసుల పాత్ర కీలకమైందని వివరించారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా, కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే అని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధి కోసం, దేశ సమగ్రత కోసం, అనే వర్గాలు, రాజకీయ వ్యవస్థ, న్యాయ వ్యవస్థలు పనిచేస్తున్నప్పటికి ఈ సువిశాల భారతదేశంలో మొత్తానికి ఇద్దరి త్యాగాలను మాత్రం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. వారిలో ఒకరు సైనికులు, మరొకరు పోలీసులు అని పేర్కొన్నారు. 1959వ సంవత్సరం, అక్టోబర్ నెల, 21వ తేదీన హిమాలయాల్లోని లడక్‌లోని హాట్ స్ప్రింగ్ ప్రాంతంలో 15 వేల నుండి 16వేల అడుగుల ఎత్తులో సాధారణ విధులు నిర్వహిస్తుండగా, భారత భూభాగంలోనికి నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా ప్రవేశించిన చైనా దళాలు, 10 మంది భారత సీఆర్‌పీఎఫ్ జవానులను బలిగొనడంతో వారి వీర మరణానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం సంస్మరణ దినం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 188 మంది విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోగా వారిలో ఆంధ్రప్రదేశ్ నుండి ఒకరు ఉన్నారని వారి యొక్క పేర్లను జిల్లా అడిషనల్ ఎస్పీ(ఏఆర్) అమర వీరుల పేర్లను చదివి వినిపించి, శ్రద్ధాంజలి ఘటించారు. స్మృతి పరేడ్ అద్భుతంగా ఆర్ఐ(అడ్మిన్) ఆధ్వర్యంలో నెల్లూరు పోలీసులు నిర్వహించారు. మంత్రి వర్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొని, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు ఉంచి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘననివాళులర్పించారు. తదుపరి అమరులైన పోలీసు కుటుంబాలకు హుమానిటే కార్పస్ ఫండ్ చెక్కులతో పాటు ప్రత్యేకంగా మెమోంటోలను అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అమరవీరుల సంస్మరణ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు సిబ్బంది నెల్లూరు పట్టణంలో పోలీసు పరేడ్ గ్రౌండ్‌నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అమర పోలీసు వీరులకు జోహార్లు అంటూ స్లోగన్స్ ఇస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీతో పాటు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సమ్మరీ రివిజన్‌పై సమావేశం



**నెల్లూరు అర్బన్,అక్టోబర్21,ప్రభాతవార్త** ఓటర్ల జాబితా సమ్మరీ రివిజన్లో వచ్చిన క్లెయిమ్స్,ఫార్మ్స్ పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఈ ఆర్.ఓ ఎఐఆర్ లకు సూచించారు.శనివారం తిక్కన ప్రాంగణంలో ఈఆర్వోలు,ఏఈఆర్‌ఓలు,ఎలక్షన్ డిటిలతో కలెక్టర్ ఓటర్ల జాబితా సమ్మరీ రివిజన్‌పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఈ నెల 27న తేదీన డ్రాఫ్ట్ ఎలక్టికల్ రోల్ ప్రచురించాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫామ్స్‌ని పరిష్కరించడంలో జాగ్రత్త వహించాలని, పోలింగ్ స్టేషన్ల వారీగా క్లెయిమ్స్ పరిశీలించాలన్నారు. ఓటరు-జనాభా,ఆడ,మగ, నిష్పత్తి ప్రామాణికంగా ఉండే విధంగా చూడాలన్నారు.బిఎల్ఓలు,బిఎల్ఏలు సమన్వయంతో పని చేయాలన్నారు.ఒక సచివాలయంలో పనిచేసే వారిని అదే సచివాలయంలో బిఎల్ఓగా నియమించాలని సూచించారు.క్లెయిమ్స్ పరిష్కారంలో సందేహాలు వచ్చినట్లయితే ఎన్నికల సంఘం రూపొందించిన ఈఆర్వోహ్యాండ్ బుక్స్ చదవాలని సూచించారు.స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించడానికి ఏడాది నవంబర్ 4-5 తేదీల్లో,డిసెంబర్ నెల 2-3 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు.ఆ రోజుల్లో బిఎల్వోలు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండి ఓటర్లను నమోదు చేయాలన్నారు.అలాగే మిగిలిన రోజుల్లో కళాశాలలు,మాల్స్,ఫ్యాక్టరీలు,మార్కెట్లు తదితర ప్రాంతాల్లో క్యాంపెయిన్ నిర్వహించి ఓటర్లుగా చేర్చాలన్నారు. 18-19 సంవత్సరాల వయసు కలిగిన వారిని ఓటర్లుగా చేర్చడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.వచ్చిన ధరఖాస్తులు,ఫామ్స్ డిసెంబర్ 26లోగా పరిష్కరించాలన్నారు.వచ్చే ఏడాది జనవరి 5న తుది ఓటర్ల జాబితా ప్రచురితం చేయాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాధ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్,డిఆర్ఓ వెంకట్ నారాయణమ్మ,కందుకూరు సబ్‌కలెక్టర్ శోభిక,జిల్లాలోని ఎలక్ట్రో రల్ రిజిస్ట్రేషన్ అధికారులు,అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు,ఎలక్షన్ డిప్యూటీ తాహాశీల్దార్లు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చుకున్నాం



**తోటపల్లిగూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను సంపూర్ణంగా నెరవేరుస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తోటపల్లిగూడూరు మండల కేంద్రంలో 88.70 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రూ.10లక్షల టీటీడీ నిధులతో నిర్మించనున్న శ్రీ మాతా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. 17.50 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ రూ.39.40 లక్షలతో తోటపల్లి గూడూరు చెరువు వద్ద నిర్మించిన కలుజును, సిమెంటు రోడ్డు విస్తరణను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ప్రజలు కోరుకున్న అన్ని పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. తోటపల్లిగూడూరులో 2019 నుంచి ఇప్పటి వరకు రూ.5.70 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు చెప్పారు. ప్రతి ఒక్క రోడ్డును సిమెంటు రోడ్డుగా తీర్చిదిద్దామని, సైడు కాలువలు, తాగునీటి సౌకర్యం మొదలైన మౌలిక వసతులను సమకూర్చామన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గ్రామాల్లో ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ, సంక్షేమ ఫలాలను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, ఎంపీడీఓ హేమలత, తహాశీల్దార్ లావణ్య, సర్పంచ్ అలేఖ్య, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంతో కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించాలి

**నెల్లూరు అక్టోబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** అయోడిన్ లోపం వల్ల కలిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య ఆదేశించారు. శనివారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో గ్లోబల్ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ కార్యాలయంలో పెంచలయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా ఐదు రకాల అయోడిన్ సంబంధిత పోస్టర్లను ఆరిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ శనివారం నుండి ఈనెల 27వరకు జరిగే ఈ వారోత్సవాలలో దానిని లోపం వల్ల జరిగే నష్టాలను పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. పిహెచ్‌సీ పరిధిలో మెడికల్ ఆఫీసర్, సూపర్‌వైజర్ సిబ్బంది ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఏడబ్ల్యూలు అందరు కలిసి ప్రజల్లో ఈ కార్యక్రమం పట్ల చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్‌వి సుధాకర్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ దివ్య, డెమో బి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్మిక కుటుంబాన్ని పరామర్శించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్21,ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 34వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల విధులు నిర్వహిస్తూ శనివారం ఉదయం ప్రమాదవశాత్తు మృతి చెందిన పసుమర్తి కృష్ణ (48) కుటుంబాన్ని నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పరామర్శించారు .మేయర్ స్థానిక క్రాంతినగర్‌లోని మృతుని నివాసం వద్దకు చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తక్షణ ఆర్థిక సాయం కింద మృతుని కుటుంబానికి 10వేల రూపాయల నగదును అందజేశారు. నగరపాలక సంస్థ నుంచి మృతుని కుటుంబానికి రావాల్సిన పరిహారం మొత్తాలను త్వరితగతిన అందించాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

## పేదల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్21,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల పరిధిలో పటిష్టంగా అమలు చేసి వైద్య సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అధికారులు,సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద ఆదేశించారు.శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన స్పాట్ రిజిస్ట్రేషన్ హెల్ప్ డెస్క్,కేసు షీట్ కౌంటర్,ఉచిత మందుల పంపిణీ కౌంటర్‌లను అదనపు కమిషనర్,టిపిఆర్ఓ ప్రసాద్ పర్యవేక్షించి, స్థానిక కుమ్మరి వీధి,గోపురం వీధి,ఉమ్మారెడ్డిగుంట,మేఘనవీధి,ఆకుతోట హరిజనవాడ,అరిగల వారి వీధి,ఇందిరమ్మ కాలనీ,వుడ్ హౌస్ సంగం ప్రాంతాలకు సంబంధించిన పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాల్లో పరీక్షలు,వైద్య సేవలు,ఉచితంగామందులు అందజేస్తున్నామని అదనపు కమీషనర్ వివరించారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ అమలును అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని ,సదరు అవకాశాన్ని ప్రజలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సదుపాయాలు పొందాలని అదనపు కమిషనర్ ఆకాంక్షించారు.

## నూతన ఆర్‌డిఓగా మధులత



**ఆత్మకూరు,అక్టోబర్21,ప్రభాతవార్త:** ఆత్మకూరు నూతన ఆర్‌డిఒగా కురుబ మధులత శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఆర్‌డిఒగా తొలి పోస్టింగ్‌లోనే ఆత్మకూరులో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎఒ సుభద్ర నూతన ఆర్‌డిఒకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్వీపాలెంలో జగనన్న సురక్ష



**బిట్రగుంట, అక్టోబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్వీపాళెం సచివాలయ పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరుపల్లి పిహెచ్‌సి సిబ్బందితో పాటు ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ద్వారం వెంగమ్మ, ప్రజా ప్రతినిధులు, గృహసారధులు, వాలంటీర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## వైకాపా కన్వీనర్‌గా మందలపు తిరుపతి నాయుడు



**వరికుంటపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** వరికుంటపాడు మండల వైకాపా మండల కన్వీనర్ గా తిరిగి రెండవ సారి మందలపు తిరుపతి నాయుడు ను నియమించడతంతో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగారు. మండల పరిధిలోని కాంచెరువు గ్రామానికి చెందిన తిరుపతి నాయుడు గత ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేయగా, గుర్తించిన అధిష్టానం ఎన్నికల అనంతరం కన్వీనర్ పదవి ని అప్పగించారు. అనంతరం కొన్ని పరిణామాలతో కన్వీనర్ మార్పు జరగగా, తిరిగి ఇప్పుడు ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సూచన మేరకు మండల కన్వీనర్ పదవి నీ అప్పచెప్పారు .మండల కన్వీనర్ గా తిరుపతి నాయుడు నియమకం కావడం తో శనివారం జి.కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ కుమ్మిత ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు ,తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్, సొసైటి డైరెక్టర్ జక్కం శ్రీనివాసులు రెడ్డి, ఎఎంసి మాజీ డైరెక్టర్ దాసరి యర్రా ఓబయ్య, మండల కో అప్షన్ సభ్యులు షేక్ జిలానీ భాష, నేతలు మాలకొండరావు, బండారు వెంకటరత్నం పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం



**వరికుంటపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త** ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమనీ ఉదయగిరిమాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్ అన్నారు. మండలంలోని జి కొండారెడ్డి పల్లి సచివాలయ పరిధిలో సర్పంచ్ కుమ్మిత ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి ముఖ్య అధిధిగా ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ, మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్, మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ముఖ్య ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పల్లెల్లో వైద్య సేవలకు ఆమడ దూరంలో ఉన్నారనీ సంకల్పించి, ప్రజల ఇళ్ళ వద్దకే వైద్యులు వెళ్ళి వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఆశయం అని అన్నారు. అవ్వతాతలకు కంటి పరిక్షలు నిర్వహించి, అక్కడికక్కడే కళ్ళజోడులను అందిస్తున్నారనీ అన్నారు. ఈ మెగా వైద్యశిభిరాలను ప్రజలు సద్వినీయోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ చేవూరి. శ్రీదేవి, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అలీఅహ్మద్, సొసైటి డైరెక్టర్ జక్కం శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి యర్రా ఓబయ్య, నాయకులు ప్రభాకర్ ,నారాయణ, అబ్బు లేమ్, నరేష్, మాలకొండరావు, కంటి వైద్య నిపుణుడు ఎన్.కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రామాయణం శివకుమార్ , హెల్త్ సూపర్ సూపర్‌వైజర్ పి.మేరి ఎవాలిన్, పిహెచ్ఎన్ సుశీలమ్మ, హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు, ఆశా కార్యకర్త పెట్లు కేశవమ్మ పాల్గొన్నారు.

## పేదల భవిష్యత్ కోసం అహర్నిశలు పాటుపడుతున్న సియం జగన్మోహన్‌రెడ్డి




**కావలి రూరల్, అక్టోబరు 21 ప్రభాతవార్త** పేద ప్రజల భవిష్యత్ కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాభూమి-నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం, ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాళెంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సేకరించిన మట్టిని రాజధాని ఢిల్లీకి పంపడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం 54 వేల కోట్ల రూపాయలు సియం జగన్మోహన్‌రెడ్డి ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు నాభూమి-నాదేశం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఈ పథకాల వల్ల ఆ కుటుంబాలు అభివృద్ధి చెందడమే కాకుండా ఆ గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. గత పాలకులకు, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి పాలనకు తేడా చూడాలన్నారు. ఉదాహరణకు స్కూల్స్ చూడాలన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. అది సియం జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు. ఒక దేశం బాగుపడాలంటే అందరు విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో వుండాలన్నారు. అందుకే సియం జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు ఇచ్చే ఆస్తి అంటే అది విద్య అని తెలిపారు. విద్యకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి పేద వాడికి వైద్య సౌకర్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో మరలా సియంగా జగన్మోహన్‌రెడ్డిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, సర్పంచ్ పేముల రాజేంద్ర, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నాయకులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచలకోన దేవస్థానం ఉద్యోగి సారధీ ఆకస్మిక మరణం



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు21 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో జూనియర్ సహాయకునిగా కాంట్రాక్ట్ పద్దతిపై పనిచేస్తున్న సారధిశుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. దేవస్థానంలో కాంట్రాక్ట్ పద్దతిపై 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నసారధీ విదినిర్వహణల మంచి ఉద్యోగిగా అందరి మన్ననలు పొందాడు. రెండు రోజుల క్రింతం స్వల్ప అనారోగ్యాంగావుందన్న సారధి నెల్లూరులో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతని స్వస్థలం చిత్తూరు జిల్లాలోని కాణిపాకం, ఇతని మృతి పట్ల ఆలయ సిబ్బంది, అర్చక స్వాములు సంతాపం తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు వరం



**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆరోగ్య భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ముంగిటికే అన్ని ప్రభుత్వ పథకాలను అందించడమే కాకుండా వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో మాత్రమే ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో మంచి స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయడమే కాకుండా అవసరమైన వారికి ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందించేలా చొరవ తీసుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టినా అది ఒక చరిత్రే అన్నారు. మానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి హామీని నెరవేర్చిన ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తించి మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మాట్లాడుతూ పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతోన ముఖ్యమంత్రి ఈ పథకం ప్రవేశనెట్టారన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం విద్య, వైద్యంపై ఆశించిన మేర దృష్టి సారించిన దాఖలాలు లేవన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా గడపగడపకు ఎమ్మెల్యేలను పంపించి వారి సాధక బాధకాలు తెలుసుకోవడమే కాకుండా ప్రభుత్వం ద్వారా ఏయే పథకాలు వారికి వచ్చాయో వారికి వివరించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ప్రజలు గత ప్రభుత్వం.. ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై పూర్తిస్థాయిలో బేరీజు వేసుకుని మరలా ఈ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ శ్రీవాణి, ఎంపీడీవో శ్రీహరిలు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, హైటెక్ ఫార్మా అధినేత రమణారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైసీపీ నేతలు జి. మల్లికార్జున్‌రావు, జానా గౌడ్, జొన్నవాడ దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యులు సుప్రజ, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, వెంకటరమణారెడ్డి, అల్లం రాజా, ఆదిరెడ్డి అపర్ణ, గాజుల సుజిని, డి. మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

**కంటి అద్దాల పంపిణీ** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైఎస్సార్ కంటి వెలుగు కింద చికిత్స చేయించుకున్న వృద్ధులకు శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారుల చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి



**పడుగుపాడు( కోవూరు), అక్టోబర్21 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాల్లో స్పందనలో వచ్చే అర్జీల పరిష్కా రం పట్ల సంబంధిత శాఖా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని ఎంపీడీవో శ్రీహరిఅన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ సచివాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సచి వాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందో ఆ ఉద్దేశం నెరవేరాలంటే ప్రతి సచివాలయ ఉద్యోగి తమకు కేటా యించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం ఆయన పలు రికార్డులు పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## కంటి వైద్య శిబిరానికి ఊహించని స్పందన




**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త :** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారో కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ గ్రామంలో 120 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా ఆప్తమాలజిస్ట్ వారందరికీ ఓపిగ్గా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు , కంటి అద్దాల కోసం రెఫర్ చేశారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి పరిశీలించి రోగులతో ప్రత్యేకంగా చర్చించారు .జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైఎస్సార్ కంటి వెలుగు కింద చికిత్స చేయించుకున్న వృద్ధులకు శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారుల చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. .ఈ కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీవాణి మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, హైటెక్ ఫార్మా అధినేత రమణారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైసీపీ నేతలు జి. మల్లికార్జున్‌రావు, జానా గౌడ్, జొన్నవాడ దేవస్థాన ట్రస్టు బోర్డు సభ్యులు సుప్రజ, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, వెంకటరమణారెడ్డి, అల్లం రాజా, ఆదిరెడ్డి అపర్ణ, గాజుల సుజిని, డి. మధుసూదన్‌రావు, , కె. ప్రసాద్, పెద్దసంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## పోతుకోండ అంకాళ పరమేశ్వరీ సన్నిధిలో నేదురుమల్లి



**వేపినాపి(రాపూరు), అక్టోబరు21ప్రభాతవార్త** భక్తుల కోంగు బంగారంగా పేరుగాంచిన వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకోండ అంకాళ పరమేశ్వరీ దేవినితిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్ మెంట్ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. తోలి సారిగా అంకాళ పరమేశ్వరీ దేవి దర్శనానికి వచ్చినరాంకుమార్ రెడ్డికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పాప కన్ను వేణుగోపాల్ రెడ్డి, పాపకన్ను మధుసూదన్ రెడ్డిలు సాధరంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలి కారు. అనంతరం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అంకాళ పరమేశ్వరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి నవరాత్రుల సందర్భంగా మహాలక్ష్మీ అలంకారంలో వున్న అమ్మవారిని దర్శించుకోని పూజలునిర్వహిం చా రు. అనంతరం నేదురుమల్లికి ఆలయ అర్చక స్వాములు వేదమంత్రాలతో అశీర్వచనాలు చేయ గా, వ్యవ స్థాపకధర్మకర్తలైన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పాపకన్ను మధుసూధన్ రెడ్డిలు ఆయనకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## రాపూరు రేంజ్ పరిధిలో 17 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ..రెండు ద్విచక్ర వాహనాలు, ఒక కారు, నిందితుడు పట్టివేత

**రాపూరు, అక్టోబరు21ప్రభాతవార్త** రాపూరు అటవీ రేంజ్ పరిధిలోని తెగచర్ల వద్ద అడువులలో అక్రమ రవాణాకు సిద్దంగా వున్న 17 ఎర్రచందనందుంగలను శుక్రవారం ఆర్ధరాత్రి రాపూరు అటవీ అధికారులు స్వాదీన పరచుకున్నారు. ఇందుకు సంబందించి రేంజర్‌రవీంద్ర బాబు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఎర్రచందనం అక్రమ రవాణాకు సిద్దంగా వుందన్న ముందస్తు సమాచారంతో రాపూరు రేంజ్ పరిధిలో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో జాతియ రహదారి565 పై తెగచర్ల సమీపంలోని అడవులలోకి ఒక మోటర్ బైక్‌పై ఇద్దరు వ్యక్తులు, ఒక మహీంద్రా జైలో వాహనం వెల్లడంగమనించిన సిబ్బంది వారిని వెంబడింగా అడవులలో రెండు కిలోమీటర్ల లోపలో ఆ వాహనంలోకి ఎర్రచందనం దుంగలులోడు చేస్తుండటం గుర్తించడం జరిగిందన్నారు. సిబ్బందిని గమనించిన నిందితులు సిబ్బందిపై రాళ్లతో దాడి చేసి పరారైనట్లు తెలిపారు. సిబ్బంది చాకచక్యంగా వారిపై తిరుగుబాటు చేయడంతో వారు పరారైనట్లు తెలిపారు. ఈ సందర్భంగాఅక్రమ రవాణాకు సిద్దంగా వున్న 17 ఎర్రచందనం దుంగలు, రెండు ద్విచక్ర వాహనాలు, తమిళనాడుకు చెందిన ఒక నిందితున్ని అదుపులోకి తీసుకోన్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమొదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులలో రాపూరురేంజ్ పరిధిలోని అటవీ సిబ్బంది, బేస్ క్యాంపు సిబ్బంది వున్నారు.

## ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

**బిట్రగుంట, అక్టోబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వ హించబడుతున్న ఆదరణ కేంద్రంలో శనివారం విశ్వనాధరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన నెల్లూరు శివకృష్ణారెడ్డి జన్మదిన వేడుకల్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా బియంఆర్ యువసేన షమీవుల్లా ఆధ్వర్యంలో అనాధలకు ఆహార పొట్లాలను, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, నాగరాజు, హరి, వంశీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంటు పోయినది**

డాక్యుమెంట్ నెం. 2269/ 2015, 2270/2015 సర్వే నెం.486-1 మరియు మరొక సర్వే నెం.486/2 లకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు కొండా విజయ భాస్కర్ తండ్రి కొండా మునిరత్నం డో.నెం.13/123/1, గంగమ్మగుడి వీధి, తూర్పు గూడూరు, తిరుపతి జిల్లా. 524 101. అను ఒరిజినల్ డాక్యుమెంట్స్ మనుబోలులో జెరాక్స్ తీస్తుండగా పోయినవి. ఎవరికైనను దొరికిన ఎడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.
సెల్ నెం: 9885188801

## లోకేష్‌ను కలిసిన దినేష్‌రెడ్డి

**కోవూరు, అక్టోబర్21 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం అధినేత నారా లోకేష్‌ను శనివారం టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సమావేశంలో కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న పలు కార్యక్రమాల గురించి లోకేష్‌కు వివరించారు.

## హిందూ ధర్మపరిరక్షణ కోసం శ్రీ నృసింహస్వామి కళ్యాణోత్సవాలు



**రాపూరు, అక్టోబరు21ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వ సూచన మేరకు హిందూ ధర్మ పరిరక్షణ కోసం వెంకటగిరి నియోజకవర్గంలోనిఅరు మండలాల్లో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణాలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, వెంకటగిరి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం రాపూరులోని తెలుగుగంగ అతిధి గృహంలో ఇందుకు సంబందించిన కరపత్రాలను ఆలయసహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు పెంచలయ్య స్వామి, లతో కలసి నేదురుమల్లిరాంకుమార్ రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో బాగంగా స్వామివారి మాసోత్సవాలు, వారోత్సవాలు నిర్వహించాలని పెంచలకోన దేవస్థానం వారు నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో బాగంగా ఈ నెల 25వ తేది బుదవారం రాపూరులోని సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోస్వామి వారి ధర్మ ప్రచార యాత్ర, స్వామి వారి కళ్యాణం, 26వ తేది గురువారం సైదాపురంలోని జిల్లా ప్రజా పరిషత్‌ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్వామి వారి ధర్మ ప్రచార యాత్ర, స్వామి వారి కళ్యాణం, 27వ తేది శుక్రవారం బాలయపల్లి లోని కోదండరామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో, 28వ తేది శనివారం డక్కిలిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిఆలయ ప్రాంగణంలో, 29వ తేది నియోజకవర్గ కేంద్రమైన వెంకటగిరిలోని మదర్ అకాడమి వద్ద వున్న యస్.ఆర్‌గార్డన్స్ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. 30వ తేది ఆదివారం పెంచలకోన లోస్వామి, అమ్మవార్ల కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామి వారి తీర్థ ప్రసాదాలను తీసుకోని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నేదురుమల్లి కోరారు.

**కలిమిలి ఆరోపణలు ఆవాస్తవం** ఈ సందర్బంగా వెంకటగిరి నియోజకవర్గం సమ్వయకర్తగా పార్టీలోని అందరు నాయకులు కలుపుకోనిపోవడం లేదన్న వైసిపి సీనియర్ నేత కలిమిలి రాంప్రసాద్ రెడ్డి ఆరోఫణలపై మీడియా ప్రశ్నించగా తాను రాపూరులోనివైసిపి పార్టీ నాయకులను ఎలా కలుపుకోని పోతున్నానో అక్కడ కూడా అలానే కలుపుకోనని పోతున్నానని తెలిపారు. అలా కలుపుకు పోవడం లేదని ఎవరైనా చేప్పారా అంటూ సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఏయంసిచైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి, సీనియర్ నాయకులు బత్తిన పట్టాభి రామి రెడ్డి, కయ్యూరు చెంచు రామి రెడ్డి, మండల జెసిఎస్ కన్వినర్ డి. నారాయణ రెడ్డి, వైస్ యంపీపీ పి. పెంచల రెడ్డి, సైదాపురం మండల కన్వినర్ మన్నారపు రవి కుమార్, వరదబండి ప్రభాకర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డి, బిట్ 1 సచివాలయం కన్వినర్‌లు మాదమాల పిచ్చి రెడ్డి, డమ్మాయి రమణయ్య, ఆరీఫా బేగం ,పెద్ద ఎత్తున వైసిపి నాయకులు వున్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలపై అవగాహన



**రాపూరు, అక్టోబరు21ప్రభాతవార్త** విధి నిర్వహణలో అమరులైన పోలీసు అమర వీరుల గూర్చి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని శనివారం రాపూరు గ్రంధాలయ అధికారిణీ జె. ధనమ్మ నిర్వహించారు. ప్రత్యేక శిక్షణా తరగతులలో భాగంగా గ్రంధాలయానికి వచ్చిన విద్యార్దులతో ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం, దేశంలోని పౌరుల రక్షణ కోసం అనేక మంది రక్షక భటులు ప్రాణాలను అర్పించినట్లు వివరించారు. అటువంటి అమరులైన పోలీసుల జ్ఞాపకార్ధం ప్రతి ఏడాది అక్టోబరు 21వ తేదిన పోలీసు అమర వీరుల దినోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు ఆమర వీరుల కోసం సం తాపం తెలిపారు. గ్రంధాలయం సహాయకుడు వెంకటేశ్వర్లు, విద్యార్దులు వున్నారు.

## భారత దేశ గోప్పతనాన్ని చాటేందుకే మేరా దేశ్..మేరా మట్టీ




**రాపూరు, అక్టోబరు21ప్రభాతవార్త** భారతదేశం గోప్ప తనాన్ని చాటేందుకే మేరా దేశ్..మేరా మట్టి కార్యక్రమం చేపట్టినట్లు రాపూరు యంపీడీఓఅప్పాజీ తెలిపారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఈ సందర్భంగా యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్వర్యంలో ముగ్గురు విశ్రాంత ఉద్యోగులకు, వీరిలో ఒకరు మాజీ సైనిక ఉద్యోగి కాగా మరో ఇద్దరు పోలీసు డిపార్ట్‌మెంట్‌కు చెందిన వారికి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యంపీడీఓ మాట్లాడుతూభారతదేశంలోని అందరూ సమనామే అని సాటి చేప్పేందుకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన సందర్బంగాదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోధీ నాలుగు సంవత్సరాలుగా మేరా దేశ్.. మేరా మట్టీ అనే నినాధంలో అజాద్ కా అమృత్‌మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి మట్టినిసేకరించడం జరిగిందన్నారు. త్వరలో మండలం నుండి ఇద్దరితో ఈ మట్టిని దేశ రాజధాని డిల్లీకి పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల నుండి సేకరించిన మట్టితో మేరా దేశ్..మేరా మట్టీ అమృత కళశర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న, వైఎస్ఆర్‌సిపి యువజన నాయకుడు కె లీలా మోహన్ రెడ్డి, యంపీడీఓ అప్పాజీ, తహశిల్దార్ ప్రసాద్, మండల కార్యలయ పర్యవేక్షకుడు సిహెచ్ శివ బాస్కర రావు, మండల విస్తరణాధికారి శ్రీనివాసులు, యంపీడీఓకార్యలయం సీనియర్ సహాయకుడు పి. చంద్రశేఖర్, నిటిపారుధల శాఖ ఎఇ సర్ధార్, వైఎస్ఆర్ క్రాంతి పధకం ఎపిఓకిరణ్, జాతియ గ్రామీణ ఉపాధి హామీ పధకం ఎపియం సుబ్బరాయుడు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు రాజ్యలక్ష్మీ, సౌజన్యఅంగన్‌వాడీ కార్యకర్తలు ఆసిఫా, శ్రీదేవి, ప్రమీలా, ఆధిలక్ష్మీ, మాధవి, గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్లుపోదుపు మహిళలు, సిసిలు, విఓఎలు, తదితరులున్నారు.

## కామాక్షితాయికి బంగారు బొట్టుబిళ్ళ, ముక్కుపుడక బహుకరణ



**బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి దసరా నవరాత్రుల సందర్బంగా నెల్లూరు నవాబుపేటకు చెందిన కందికట్టు జయరామయ్య, వెంకటశేషమ్మ దంపతులు బంగారు బొట్టుబిళ్ళ, బండారు ముక్కుపుడక సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపార్ఖుల గిరికృష్ణా వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించి వారికి ప్రసాదాలు అందజేశారు.

## సాయిమందిరంలో శ్రీ సరస్వతి దేవి అలంకారం



బిట్రగుంట, అక్టోబరు 21 ప్రభాతవార్త మండల కేంద్ర మైన బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా శనివారం సరస్వతి దేవి అలంకారం చేశారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన వంటి కార్యక్రమాలు ఉభయకర్తల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమం ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద్సాగర్ ఆధ్వర్యంలో సాయిసేవకులు పాల్గొన్నారు.

## కాలరాత్రి అవతారంలో మానసాదేవి



వరికుంటపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త : సంతానం లేని భక్తులకు సంతాన లక్ష్మిగా పూజలందుకుంటున్న శ్రీ మానసాదేవి అమ్మవారు శనివారం కాలరాత్రి అలంకారంలో దర్శనమిచ్చారు. మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆరాధ్య దైవం శ్రీ మానసాదేవి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్స వాలు అత్యంత శోభాయమానంగా జరుగుతున్నాయి. ఏడవ రోజు అమ్మవారు కాళరాత్రి గా భక్తుల నుండి ప్రత్యేక పూజలందుకున్నారు. కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణతో పాటు నైవేద్యం సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో అలంకరించారు.

## శ్రీ దుర్గాదేవి గా నాగారపమ్మ



వరికుంటపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వరికుంటపాడు లో జరుగుతన్న ఉత్స వాలలో 7 వ రోజు శ్రీ నాగారాపమ్మ అమ్మవారు శ్రీ దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం నుండి గణపతి హోమం, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి దుర్గాదేవిగా అలంకరించారు. ప్రత్యేక పూజల్లో భాగంగా దూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## నేటి నుంచి మహా కుంభాభిషేక మహోత్సవాలు



కోవూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం 500 సంవత్స రాల క్రితమే చోళ రాజులచే నిర్మించబడింది. ఈ నేపథ్యంలో ఈ ఆలయా నికి నూతన చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కాటంరెడ్డి కృష్ణారెడ్డి వారి కుటుంబ సభ్యులు సహకారంతో సొంత నిధులు వెచ్చించి ఈ ఆలయాన్ని అత్యంత వైభవంగా , సుందరంగా పున: నిర్మాణం చేశారు. ప్రత్యే కంగా ఆలయం చుట్టూ స్వామివార్ల దశావతారాలు, అష్టలక్ష్మి దేవతలు, శంఖచక్ర నామాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ నెల 22వ తేది నుంచి ఈ ఆలయ పున: ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్స వాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా పాలకవర్గం చర్యలు తీసుకుంది. ఆదివారం అంకురార్పణతో ఈ కుంభాభిషేక ఉత్స వాలను ప్రారంభించి ఈ నెల 25వ తేది నూతన ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టి పూర్తిచేసేలా ఆలయ పాలకవర్గం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.

## సరస్వతి దేవి అలంకారంలో నాగవరపమ్మ



కోవూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త : కోవూరులో వెలసి యున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజల్ని ఘనంగా నిర్వహించారు. శనివారం అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర ్భంగా స్థానిక కోనేటికయ్యలు ప్రాంతం నుంచి సాంప్రదాయబద్దంగా కన్నుల పండుగగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ వేషదారణల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్స వాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరు కోనేటి కయ్యలు గ్రామస్తులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ ధర్మకర్తలు అత్తిపల్లి శివప్రసాద్రెడ్డి, మల్లికార్జున్రెడ్డి, ప్రసాద్ భక్తులు ఉన్నారు.

ఆకట్టుకున్న అమ్మవారి అలంకారం స్థానిక నాగవరపమ్మ దేవస్థానంలో దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారికి బలిజ సంఘం ఆధ్వర్యంలో నెమలి ఈకలతో అత్యంత సుందరంగా ప్రతి ఒక్కరూ ఆకట్టుకునే విధంగా అలంకరణ చేపట్టారు. ఈ సుందర దృశ్యాలను చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కన్యకా పరమేశ్వరి అలంకారంలో అమ్మవారు



కోవూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్దంగా సాగుతున్నాయి. శనివారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు శనివారం శ్రీ కన్యకా పరమేశ్వరిఅలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. ఈ కార్యక్రమానికి చీమకుర్తి సతీష్-విద్యా దీప్తి దంప తులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్బాబు, అనిల్కుమార్, నవీన్, మెంటా రమేష్, ఒగ్గు హరి, భక్తులు ఉన్నారు.

## శ్రీ సరస్వతీ దేవిగా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి



రాపూరు, అక్టోబరు21ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో వున్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి శరన్నవరాత్రోత్స వాలలో భాగంగాఎడవ రోజైన శనివారం శ్రీ సరస్వతీ దేవి అలంకారం నిర్వహిం చారు. ఉదయం అమ్మవారి ఆలయంలో శ్రీ సూక్త అబిషేకం, శ్రీ వాసవీ అష్టోత్తర సహస్రనామార్చన, త్రిశతి, దేవి ఖడ్గమాల పారాయణం నిర్వహించారు. సాయంత్రం అర్యవైశ్యమహిళా మండలి అధ్వర్యంలో బొమ్మల కొలువులో పూజలు, కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణ నిర్వహించిభక్తులకు తీర్థ ప్ర సాదాలను ఆందజేశారు. శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో వున్న వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవిని పెద్దఎత్తున భక్తులు దర్శించుకోని పూజలు నిర్వహించారు..

## కామాక్షితాయి సేవలో కృష్ణపట్నం పోర్టు సిఇఒ

బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జిజెరావు మరియు పోర్టు కాంట్రాక్టర్ పందిళ్ళపల్లి హేమంత్రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా వారిని స్వాగతించి స్వామి, అమ్మవార్ల దర్శనం కల్పించారు. వారి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అతిధులను శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

## నవరాత్రులలో హోమాల ద్వారా సకల దోషాల నివారణ

### ..భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి

పెంచలకోన(రాపూరు), అక్టోబరు21ప్రభాతవార్త నవరాత్రులలో హోమాలు చేయడం ద్వారా మానవులకు సకల దోషాలు నివారన అవుతాయని పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ నిర్వాహకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. కోనలోని మణిద్వీప మహాసంస్థానంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహా సరస్వతీ దేవి, శ్రీ మహాలక్ష్మీ దేవిలకు నిర్వహిస్తున్న శరన్నవరాత్రోత్స వాలలో 7వ రోజైన శనివారం శ్రీ లలితాంభికా దేవి, శ్రీ మహాలక్ష్మీ దేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకుకరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో పాలు, పెరుగు, నెయ్యి, తేనే. పంచదార, పసపు, కుంకుమ, చందనం, పలు రకాలైన పండ్ల రసాలు, వివిద రకాలైన సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి హారతులు సమర్పించారు. అనంతరం శ్రీ మహాకాళేశ్వరుడు, శ్రీ మహాకాళేశ్వరీ అమ్మవార్లను పల్లకిలో యాగశాలకు తీసుకు వచ్చి పూజలు నిర్వహించారు. తదుపరి యాగశాలలో శ్రీ మహా గణపతి హోమం, శ్రీ లలితాదేవి సహస్ర నామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతిహోమం, శ్రీ లక్ష్మీనృసింహ స్వామి హోమం నిర్వహించారు. ఈ దినం ప్రత్యేకంగా మహా సప్తమి సందర్భంగా శ్వేత కమలాలతోశ్రీ సరస్వతీ దేవి హోమం, శ్రీ మేధ సూక్త హోమం, శ్రీ సరస్వతీ సూక్త హోమం, శ్రీ రామ తారక మూల మహామంత్ర హోమం, శ్రీ అంజనేయ మూల మంత్ర హోమం, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి అమ్మ విజయేశ్వరీ దేవి హోమ గుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. సాయంత్రం శ్రీ లలితాస హస్రనామసామూహిక కుంకుమార్చణ, దేవి సంకీర్తనలు, కమల హారతులు, సహస్ర జ్యోతుల దివ్య మంగళ హారతులు, వింజామర ఊయల సేవలు నిర్వహించారు. శ్రీ లలితాంభికా దేవికి మహా సరస్వతీ దేవి ఆలంకారం నిర్వహించి, హంస వాహనంపైఆశ్రమంలోని మాధవీధులలో అత్యంత వైభవంగా మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పుల మధ్య క్షేత్రోత్స వంనిర్వహించారు. పెద్ద ఎత్తున అమ్మవారి శరన్నవరాత్రోత్స వాలలో పాల్గొనేందుకు వివిద ప్రాంతాల నుండి వచ్చినభక్తులకు, కావలసిన భోజన. వసతి ఏర్పాట్లను ఆశ్రమ నిర్వాహకులు పులిపాటి రేవతమ్మ, పులిపాటి విజయ్ భరత్, పులిపాటి విజయ్ గోకుల్, పులిపాటి సింధూ, పులిపాటి సౌమ్యలు పర్యవేక్షించారు. కరుణామయి విద్యాలయాల సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## అంకాళ పరమేశ్వరీ దేవికి శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం



వేపినాపి(రాపూరు), అక్టోబరు21ప్రభాతవార్త భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న రాపూరు మండలంలోని వేపినాపి గ్రామ దేవత శ్రీ అంకాళ పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న శరన్నవంత్రోత్స వాలలో బాగంగా 7వ రోజైన శనివారం అమ్మవారికి శ్రీ మహాలక్ష్మీదేవి గాఅలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజాలు, నూతన వస్త్రాల సమర్పణ, పూలంగిసేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం చేశారు. మద్యాహ్నం నాట్యాంజలీ కూచిపూడి కళాక్షేత్రం వారిచే భరత నాట్యం, నృత్య ప్రధర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలుపాపకన్ను వేణుగోపాల రెడ్డి దంపతులు, పాపకన్ను మధుసూదన్ రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డిలు అమ్మవారి పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## సరస్వతి దేవి అలంకారంలో కనకదుర్గమ్మ



కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త కావలి రైల్వే స్టేషన్ సమీపంలోని భవానీపురంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో దసరా ఉత్స వాలలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు భక్తిశ్రద్దలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. ఆలయ అధ్యక్షులు పల్లపు మోహన్, సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## అమరవీరులకు జోహార్లు



నెల్లూరు క్రైమ్ ,అక్టోబర్ 21, ప్రభాతవార్త విధి నిర్వహణలో ప్రాణాలను వదిలిన పోలీసు అమరవీరులకు నగరంలోని రైల్వే డీఎస్పీ కార్యాలయంలో రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ భుజంగరావు సబ్ ఇన్స్పెక్టర్ హరిచంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భుజంగరావు మాట్లాడుతూ ఎక్కడైనా 24 గంటలు కష్టపడి పనిచేసే ఉద్యోగం ఏదైనా ఉందంటే అది కేవలం పోలీసు ఉద్యోగమే అని స్పష్టం చేశారు. పోలీసు తన కుటుంబాన్ని కూడా తన సంతోషాన్ని వదిలిపెట్టి కేవలం ప్రజల రక్షణ కోసమే విధులు నిర్వర్తిస్తున్నారని అలాంటి ఉన్నతంగా విధులు నిర్వహించే పోలీసు అమరవీరులకు శనివారం రోజు ఘనంగా నివాళులర్పించడం తమ అదృష్టమని పేర్కొన్నారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బృందావనంలో సూర్యప్రభ వాహనం



కావలి, అక్టోబరు 21 ప్రభాతవార్త కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో నవరాత్రి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని శనివారం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనాల్ని భక్తులు దర్శించుకొని తరించారు. కోలాట నృత్యాలతో బృందావనం ఆధ్యాత్మిక వాతావరణం కలిగించింది. ఈ కాలనీ బాధ్యులు శ్రీరామాల్యాద్రి, రాజా రమణయ్య, జివి, తదితరులు పూజలు నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## సరస్వతీ అలంకారంలో అన్నపూర్ణాదేవి



వింజమూరు, అక్టోబర్21, ప్రభాతవార్త :వింజమూరులోని శ్రీ గంగా అన్నపూర్ణాదేవి కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శనివారం అన్నపూర్ణాదేవి సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే స్వామివారికి సుప్రభాతసేవ, సహస్రనామార్చన, మహానైవేద్యం సమర్పించారు. సాయంత్రం ఉభయదాతలు కొండ్రెడ్డి వెంకటేశ్వర్లు-ప్రమీల ,కుమారులు కొండ్రెడ్డి శ్రీనివాసు లు రెడ్డి-సుభాషిణి, శ్రీకాంత్రెడ్డి-మౌనికలు అమ్మవారి అలం కారానికి సుగంధభరిత పుష్పాలను సమర్పించారు. ఆలయంలో అర్చకులు ఫణికుమార్శర్మ, సత్యనారాయణశర్మ, సుబ్రహ్మణ్యంశర్మ, నర్సింహాశర్మలు అమ్మవారి కార్యక్రమా లను నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు

## సరస్వతీదేవి అలంకారంలో శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని కాశీపాళెంలో కొలువైవున్న శ్రీఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు సరస్వతీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు సరాబు శేషయ్య ధర్మపత్ని శాంతమ్మ జ్ఞాపకార్ధం కుమారుడు సరాబు వెంకట సత్యనారాయణ లక్ష్మీ, మనవళ్ళు దొరడ్ల వినోద్కుమార్, భార్య లక్ష్మీప్రసన్న, దొరడ్ల జయలక్ష్మీ, రాజేష్, సుష్మిత వ్యవహారించారు. పూలంగిసేవ తదుపరి ప్రసాద వినియోగం నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి అధ్యక్షులు బండారు వేణుగోపాల్, కార్యదర్శులు సరాబు వెంకటనాగేశ్వరరావు, అమర్తలూరు రాజారమేష్ ,కమీటి వారు పర్యవేక్షించారు.

## అన్నపూర్ణాదేవిగా కామాక్షితాయి



సంగం అక్టోబర్ 21ప్రభాతవార్త దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా మండలకేంద్రమైన సంగంలోని శ్రీసంగమేశ్వరస్వామి, కామాక్షితాయి సన్నిధిలో అ మ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమి చ్చా రు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## 21 లక్షలతో జగనన్న కాలనీకి పైప్లైను



బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త జొన్నవాడ గ్రామంలో త్రాగునీటి సమస్య విషయం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా త్రాగునీటి కోసం 21 లక్షలు మంజూరు చేసినట్లు వరదరాజస్వామి దేవస్థానం చైర్మన్ పిళ్ళిళ్ల సాగర్, ఎంపిటిసి బాలకృష్ణా, శివకుమార్, పుట్టా మల్లికార్జున, తెలియజేశారు. జగనన్న కాలనీలో నూతనంగా పైపులైన్లు వేయుటకు 13.60 లక్షలు జెజెఎం నిధుల ద్వారా మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ విషయమై ఆర్డబ్యూస్ డి .ఇ లీలాప్రకాష్, ఆర్డబ్యూఎస్ ఏ.వి వినయ్ గ్రామంలో పర్యటించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలందరికి సంపూర్ణమైన ఆరోగ్యం



సైదాపురం, అక్టోబర్ 21, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా ప్రజ లందరికి సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని జడ్పీ సీఈఓ చిరంజీవి తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీసీఈఓ చిరంజీవి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబానికి మంచి ఆరోగ్యం లభించిందని, ఈ కార్యక్రమం సైదాపురం మండలంలో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. సైదాపురం సచివాల యం-2గ్రామ విలేజ్ క్లినిక్ పరిదిలో ఉన్న సుమారు 430మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వారిలో 141మందికి జగనన్న కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, మండల వైసీపీ అధ్య క్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, మండల ఏవో పురుషోత్తం శివకుమార్, మండల వ్యవసా యశాఖాధికారిణి హైమావతి, వైద్యులు జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి శశిఇంద్రాని, వివిధ శాఖల అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతోపులో జగనన్న ఆరోగ్య సురక్ష



తోటపల్లిగూడూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త మండలంలోని చింతోపు ప్రాధమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మంత్రి పరిశీలించారు. తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందుల పంపిణీ కౌంటర్ను పరిశీలించి మంత్రి ఆరుగురు వైద్యులచే రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ విధానం, ఆరోగ్యశ్రీ, 104, 108 వైద్య సేవలతో వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనేగొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంట్లో ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నిష్ణాతులైన వైద్యులచే వైద్య సేవలు అందించడం, 172 రకాల మందులను పంపిణీ చేయడం కంటి పరీక్షలు చేసి అద్దాలు అందించడం, ఆపరేషన్లు అవసరమైన వారిని నెట్వర్క్ ఆసుపత్రులకు పంపి పూర్తి స్థాయిలో చికిత్స అందించనున్నట్లు చెప్పారు. దేశ చరిత్రలో ఎక్కడా లేన ఇవిధంగా ప్రజలకు ఏం అవసరమో ఆలోచన చేస్తూ ఇంటి గడప దాటి బయటకు రాకుండా అసాధారణ నిర్ణయాలతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైద్యాన్ని కూడా పేదల గడప వద్దకే తీసుకొచ్చారన్నారు. భారతదేశంలో ఎక్కడా కూడా ఇలాంటి కార్యక్రమాలు లేవని, ఒక్క మన రాష్ట్రంలోనే ప్రజలకు మంచి చేయాలని ఆలోచన చేస్తూ గొప్ప నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. పేదవాడు ధనవంతుడితో సమానంగా వైద్యం పొందేందుకు ఆరోగ్య శ్రీ రూపొందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డిది అయితే సుమారు మూడు వేలకు పైగా వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చి పేదవాడికి మరింత ఆరోగ్యం భద్రత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిదని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఆనందంగా ఉంటాయని, ప్రతి కుటుంబంలో కూడా ఆనందం నిండవమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తొలుత ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్త ఏర్పాటు చేసిన స్టాల్ను మంత్రి పరిశీలించి గర్భిణీలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లిఖార్జున, బాలాజీ, ఎంపీడీఓ హేమలత, మెడికల్ ఆఫీసర్లు భానుప్రియ, ఐసీడీఎస్ రాజ్యలక్ష్మీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యారంగంలో ప్రభుత్వ సంస్కరణలను నూరుశాతం అమలు చేయాలి



నెల్లూరుఅర్బన్ ,అక్టోబరు21 ప్రభాతవార్త విద్యారంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను నూరు శాతం అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక జెడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్చైర్మన్ ఆనం అరుణమ్మ ఆధ్యక్ష్య తర జిల్లా విద్యాశాఖ ,మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో జరుగుతున్న నాడునేడు, మధ్యాహ్న బోజన కార్యక్రాలను మరింత విస్తృతంగా చేయ్యాలన్నారు. స్వేచ్ఛ పథకం ద్వారా విద్యార్థినిలకు అందిస్తున్న శానిటరినాప్కిన్స్ను ఏడాదికి ఓ మారు కాకుండా ప్రతి నెల అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారా ల్యాబ్స్ద్వారా మాథ్స్ ఉపాధ్యాయులకు విధిగా వారానికి ఓ తరగతిని వినియోగించుకుని గణితం మీద నైపుణ్యాలను పెంచాలన్నారు. సుమారు లక్షా 50వేల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం పాఠశాలలకు ఐఎఫ్పి బోర్డు అందజేసిందని, దీనిని వీలైనంత త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇంటర్నెట్ అందుబాటులో లేని చోట మొబైల్హాట్స్పాట్ లేదా పెన్డ్రైవ్ డివైజ్తో బోధన చేయ్యాలని సూచించారు. బైజూస్ ట్యాబ్ నిర్వహణను అన్నీ సచ్చివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్స్కు అందిచాలని, జగనన్న విద్యాకానుకలోప్రతి విద్యార్థికి ఇంగ్లీషు డిక్షనరీ అందిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. టోఫెల్ ప్రాధమిక స్థాయిలో పూర్తిగా అందుబాటులో కి తసీఉకువచ్చేందుకు కృషిచేయ్యాలని, కెరీర్గైడెన్స్ ను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఆనం అరుణమ్మ మాట్లాడుతు జిల్లా లోని అన్నీ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, దీనిని మరింత శ్రద్ధగా నిర్వహించాలన్నారు. జిల్లాలో మండల విద్యాశాఖ అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని సాధ్యమైనంత త్వరతగా పరిష్కరిచేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని, సమగ్రశిక్ష పిఒ ఉషారాణి, ఎంఈఓ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.